94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 24, పేజీలు 4 వేల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 5- ఆదివారం 11 మార్చి, 2018

# బీజేపీ హవా



బీజేపీ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో సిట్టింగ్ ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను కాంగ్రెస్‌కు అర్పించుకొని మోడీ హవాకు ఎదురుగాలి వీస్తుందనుకుంటున్న సమయంలో ఈశాన్యరాష్ట్రాలో కాషాయ జెండా ఎగరవేయడం బీజేపీకి జవసత్వాలు అందించినట్లయింది. త్రిపురాలో కమ్యూనిస్టుల కంచుకోటకు బీటలు వారింది. అంతకుముందు ఎన్నికల్లో 49 స్థానాల్లో డిపాజిట్ కోల్పోయిన త్రిపురలో బీజేపీ జైత్రయాత్ర కొనసాగించింది.

నాగాలాండ్‌లలో కూడా భాజపా కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఇక మరో రాష్ట్రం మేఘాలయలో కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ ఇక్కడ ఫలితాలు హంగ్ దిశగా సాగుతున్నాయి.

| మేఘాలయ(59) | |
|---|---|
| పార్టీ | గెలిచినవి |
| కాంగ్రెస్ | 21 |
| బీజేపీ | 2 |
| ఎన్‌పీపీ | 19 |
| ఇతరులు | 17 |

| నాగాలాండ్ (60) | |
|---|---|
| పార్టీ | గెలిచినవి |
| ఎన్‌డీపీపీ+ | 29 |
| ఎన్‌పీఎఫ్+ | 29 |
| కాంగ్రెస్ | 0 |
| ఇతరులు | 2 |

| త్రిపుర(59) | |
|---|---|
| పార్టీ | గెలిచినవి |
| సీపీఎమ్ | 15 |
| బీజేపీ | 44 |
| కాంగ్రెస్ | 0 |
| టీఎమ్‌సీ | 0 |

దేశంలోని అతి పేద ముఖ్యమంత్రి అయిన మాణిక్ సర్కార్ ప్రభుత్వం ఘోర ఓటమి పాలైంది. నాలుగుసార్లు ఆ రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఆయన ప్రభుత్వం అత్యంత ధనవంతమైన పార్టీ బీజేపీ చేతిలో ఖంగుతింది. మొదట్లో అన్ని చోట్ల సీపీఎం ఆధిక్యత నమోదు చేసుకున్నప్పటికీ క్రమక్రమంగా బీజేపీ పుంజుకొని రాష్ట్రంలో కాషాయం జెండా ఎగురవేసింది. మానిక్ సర్కార్ సైతం తన నియోజకవర్గంలో వెనుకబడ్డారు. ట్రెండ్స్ తమకు అనుకూలంగా ఉన్నాయని, విజయం ఖాయమని ఆరాష్ట్ర బీజేపీ నేత హిమాంత్ బిస్వ శర్మ తెలిపారు.

**నాగాలాండ్‌లోనూ భాజపా హవా..**

మరో రాష్ట్రమైన నాగాలాండ్‌లో హోరాహోరీ పోరు కొనసాగుతోంది. అధికార ఎన్‌పీఎఫ్‌ను వెనక్కినెట్టి.. భాజపా కూటమి పార్టీ అయిన ఎన్డీపీపీ స్పష్టమైన ఆధిక్యం దిశగా ముందుకెళ్తోంది. ఇప్పటికే రెండు స్థానాల్లో గెలుపొందిన ఎన్డీపీపీ మరో 28 స్థానాల్లో ముందంజలో ఉంది. ఎన్‌పీఎఫ్ కూటమి 24 స్థానాల్లో ముందంజలో ఉంది.

**హంగ్ దిశగా మేఘాలయ..**

ఇక మేఘాలయలో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగుతోంది. ఇప్పటికే 5 స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ మరో 18 స్థానాల్లో ముందంజలో ఉంది. అయితే ఈ రాష్ట్రంలోనూ భాజపాకు విజయావకాశాలు కన్పిస్తున్నాయి. ఇక్కడ కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం కన్పించడం లేదు. ఇదిలా ఉండగా.. ఎన్‌పీపీ, యూడీపీతో కలిసి ఈ రాష్ట్రంలోనూ తామే విజయం సాధిస్తామని భాజపా చెబుతుండటం గమనార్హం. మరోవైపు మేఘాలయలో ఇతరులు కూడా అధిక స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. దీంతో ఇక్కడ హంగ్ ఏర్పడే అవకాశాలున్నాయి.

**నిరుపేద ముఖ్యమంత్రికి బై..బై**



సర్పంచులు, కార్పొరేటర్లు కూడా ఖరీదైన కార్లలో తిరుగుతూ మందీ మార్బలంతో అర్థం బలాన్ని , కండ బలాన్నీ చూపిస్తూ ఉంటారు. ముఖ్యమంత్రులయితే కాన్వాయిలు, పదుల సంఖ్యలో కార్లు, విలాసవంతమైన బంగ్లా తప్పనిసరి. అధికారం వచ్చాక కోట్లకొలది ప్రజాధనం కాజేయడం కామన్. ఇవన్నీ లేకుండా కూడా సీఎంగా ఉండొచ్చని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ నిరూపించారు. రూ.1500 బ్యాంకు బాలన్స్, రెండుగదుల చిన్న ఇల్లు, పేదరికానికి ఆయన నిలువెత్తు నిదర్శనం. దేశంలో అత్యంత నిరుపేద సీఎం కూడా ఆయనే. అందుకు తాను గర్విస్తున్నానంటారు ఈ కమ్యూనిస్టు నేత. పార్టీ నేర్పిన విలువలే ప్రజా జీవితంలో తనను ఇంత నిరాడంబరంగా నిలబెట్టగలిగిందని సగర్వంగా చెబుతున్నారు. సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు కూడా అయిన సీఎం ఆదర్శ జీవితాన్ని జాతీయ మీడియా కూడా కొనియాడుతోంది.

నేటి రాజకీయాల్లో పదవులు పొందాలంటే డబ్బులు కావాలి. సంపాదించాలి. ఎమ్మెల్యే కావాలన్నా కోట్లు ఖర్చు చేయాలి. దేశంలో చాలా మంది సీఎంలు శత కోటీశ్వరులే. వారసత్వంగా వచ్చినవో, సంపాదించినవో తప్పనిసరి. ఇక సీఎం గా బాధ్యతలుంటే సౌకర్యాలు కూడా భారీగానే ఉంటాయి. ఇలాంటి

- మిగతా 2 లో



## ఏపీకీ అడుగుతా : హరిబాబు స్పష్టీకరణ

**అమరావతి :** 'ప్రత్యేక హోదా ఆ మూడు రాష్ట్రాలకు పొడిగిస్తే.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేకహోదా ఇవ్వాలని కేంద్రాన్ని అడుగుతా'గఅని ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాలకు ప్రత్యేకహోదాను మూడేళ్లపాటు పొడిగిస్తున్నారని కొందరు అంటున్నారని..అదే నిజమైతే తానూ కేంద్రాన్ని అడుగుతానన్నారు. విజయవాడలో శుక్రవారం జరిగిన కృష్ణా జిల్లా బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరిబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. 2004 నుంచి 2014 వరకూ పదేళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పోలవరం ప్రాజెక్టు గురించి పట్టించుకోకుండా మూడున్నరేళ్లలో ఏం చేశారని తమను ప్రశ్నించడమేంటన్నారు. ఏపీ వేగంగా అభివృద్ధి చెందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలన్నారు. టీడీపీతో శత్రుత్వాన్ని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో ఎప్పుడూ, ఏ కేంద్ర ప్రభుత్వమూ, ఏ రాష్ట్రానికీ ఇవ్వనన్ని నిధులు ఏపీకి వచ్చాయని తెలిపారు. రెవెన్యూ లోటు కింద రూ.3,978కోట్లు విడుదల చేశారని, అయితే లోటు ఇంకా ఎక్కువగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. దుగరాజపట్నం పోర్టుకు అభ్యంతరాలు వ్యక్తం కావడంతో మరో ప్రాంతాన్ని ఎంచుకోవాలని కేంద్రం సూచించిందని, విశాఖ రైల్వేజోన్ పట్ల సానుకూలంగానే ఉందని తెలిపారు. ఏపీకి లక్ష కోట్ల విలువైన జాతీయ రహదారులు కేంద్రం మంజూరు చేసిందన్నారు. అయితే ఆ లక్ష కోట్లు తమకు రాలేదని కొందరు అంటున్నారని, వారికెందుకు వస్తాయని హరిబాబు ప్రశ్నించారు. జాతీయ రహదారులకు కేంద్రమే దశలవారీగా నిధులు విడుదల చేసి పూర్తిచేస్తుందని చెప్పారు. కేంద్ర సంస్థల ఏర్పాటులో మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీ సీఎం, ప్రభుత్వం ఎక్కువ చొరవ చూపించి భూములు కేటాయించారన్నారు.





ఏపీ రాష్ట్ర రాజధాని నేలపాడులో సీఆర్డీఏ ఆధ్వర్యంలో ఎన్.జీ ఓస్ హౌసింగ్ భవనాల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

- మూతపడిన థియేటర్లు
- ముదిరిన వివాదం... కంటెంట్ కట్

# సినిమా బంద్

**చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల మధ్య వివాదం మరింత ముదిరింది. వీపీఎఫ్ ఫీజుల రద్దును డిమాండు చేస్తూ దక్షిణాది రాష్ట్రాల్లో థియేటర్ల బంద్ పాటిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వారం రోజులపాటు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లైన క్యూబ్, కంటెంట్ నిలిపి వేశారు.**

**హైదరాబాద్ :** చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల మధ్య వివాదం మరింత ముదిరింది. వీపీఎఫ్ ఫఅజుల రద్దును డిమాండు చేస్తూ దక్షిణాది రాష్ట్రాల్లో థియేటర్ల బంద్ పాటిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వారం రోజులపాటు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లైన క్యూబ్, యూఎఫ్ఓ, పీఎక్స్‌డీ సంస్థలకు కంటెంట్ నిలిపి వేశారు. దీంతో సాధారణ థియేటర్లతోపాటు మల్టీప్లెక్స్‌ల్లోను సినిమాల ప్రదర్శన నిలిచిపోయింది. వర్చువల్ ఫీజు రద్దు చేయడంతో పాటు ప్రకటన నిడివి తగ్గించడం, ప్రతి ఆటకు రెండు కొత్త సినిమాల ప్రచార చిత్రాలను ఉచితంగా ప్రదర్శించాలనే డిమాండ్లతో నిర్మాతలు బంద్‌కు పిలుపు నిచ్చిన విషయం తెలిసందే. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు దిగిరాకపోవడంతో నిరవధికంగా థియేటర్ల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 1700 థియేటర్లతోపాటు హైదరాబాద్ లోని 250కిపైగా థియేటర్ల యాజమానులు నిర్మాతల డిమాడ్లకు మద్దతు ప్రకటిస్తూ బంద్ పాటించారు. థియేటర్ల ముందు పోస్టర్లు అంటించి ప్రేక్షకులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీంతో థియేట్లన్నీ వెలవెలబోయాయి. సినిమాల ప్రదర్శన నిలిపివేత కారణంగా ఒక్కో థియేటర్ కనిష్టంగా రూ. 50 వేల వరకు నష్టపోవాల్సి వచ్చిందని ఎగ్జిబిటర్లు వాపోతున్నారు. నిర్మాతలు, డిజిటల్ సర్వీసుల మధ్య నెలకొన్న సమస్యలను సతర్వమే పరిష్కరించేందుకు ప్రభుత్వాలు జోప్యం చేసుకోవాలని ఎగ్జిబిటర్లు విజ్ఞప్తి చేశారు. నిర్మాతల డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.








| పేరు: నీరవ్ మోడీ | పేరు: మధు |
|---|---|
| దొంగతనం : రూ. 12000 కోట్లు | దొంగతనం : రూ. 200 |
| కారణం : ఆడంబరం కోసం | కారణం : ఆకలి |
| ఇప్పుడు : జీవించి ఉన్నాడు | ఇప్పుడు : చనిపోయాడు |

3లో

మూడేళ్లు :13వేల కోట్ల స్కామ్‌లు 2లో
లింగవివక్షలేని భారతావనే ధ్యేయం 3లో
నేలరాలిన తార 4లో




# రాజధాని వార్తలు

కలం

## నిరుద్యోగుల కలలు తీరేదెన్నడు ?

భారీ పెట్టుబడుల కోసం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్టణంలో ఘనంగా మూడు రోజులపాటు సదస్సు నిర్వహించింది. ముఖ్యమంత్రి అనేక వేల కోట్ల రూపాయల అవగాహనా ఒప్పందాలు జరిగాయన్నారు. దీనిపై నిరుద్యోగ యువత ఎన్నో ఆశలు పెట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వంలోని లక్షా యాభైవేల పోస్టులను కూడా భర్తీ చేయకుండా సుమారు నాలుగేళ్లు కాలయాపన చేసి, ఉపాధ్యాయ పోస్టుల కోసం ఫిబ్రవరిలో టెట్ పరీక్షలను నిర్వహించింది.

2016, 2017లో విశాఖలో రెండు భాగస్వామ్య సదస్సులు జరిగాయి. మూడవ సదస్సుకు ప్రభుత్వం విశాఖ వేదికనే ఎంచుకుంది. 2016లో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.4.67 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 328 అవగాహన పత్రాలపై (ఎంఓయూ) సంతకాలు జరిగినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటస్తూ, 10 లక్షల ఉద్యోగాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. 2017లో జరిగిన భాగస్వామ్య సదస్సులో ఏపీ ప్రభుత్వం, వివిధ కంపెనీలు 22 లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించే విధంగా మొత్తం రూ.10.5 లక్షల కోట్ల పెట్టుబడులకు అవకాశం కల్పించే 665 ఏఓయూలపై సంతకాలు చేశామన్నారు. సదస్సు మొదటి రోజునే రూ.41 వేల కోట్ల విలువైన 80 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. వీటివల్ల లక్షమందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నాయి. తొలిరోజు ఆటోమొబైల్ రంగంలో రూ.15,224 కోట్లు, పర్యాటక రంగంలో రూ.7,807 కోట్లు మౌలిక వసతుల రంగంలో సుమారు 12,500 కోట్లు, పారిశ్రామిక రంగంలో సుమారు. రూ.5,645 కోట్లు ఒప్పందాలు జరిగాయి. శ్రీకాకుళం జిల్లా బావనపాడులో రూ.4 వేల కోట్లతో ఓడరేవు నిర్మాణానికి అదానీ పోర్ట్ అండ్ సెజ్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం చేసుకొంది. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో మైత్రా మొబిలిటీ సంస్థ రూ.7 వేల కోట్లతో, సినర్జీ కాస్టింగ్ సంస్థ రూ.1020 కోట్లతో, ఎలక్ట్రికల్ మొబిలిటీ సంస్థ రూ.1670 కోట్లతో ఒప్పందాలు జరిగాయి. తొలిరోజు ఎస్సెల్ గ్రూపు, మహేంద్ర హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా, ఐసీ నేవల్ ఆర్కిటెక్ట్స్, గ్రాసెమ్ ఇండస్ట్రీస్ వంటి ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. ఇటీవల అమరావతిలో ముఖ్యమంత్రితో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) చైర్మన్ ముఖేశ్ అంబానీ విందు సమావేశం ఫలితంగా, రాష్ట్రంలో వివిధ రంగాల్లో రూ.40 వేల కోట్ల పెట్టుబడుల నిబద్ధతకు దారితీసింది. రిలయన్స్ గ్రూప్ అండ్ ఇండియా గ్యాస్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ఇందులో ఆర్ఐఎల్ 50 శాతం వాటాలు కలిగి వుంది) ఎంఓయూపై సంతకం చేసింది. ఎంఓయూ ప్రకారం 20 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా, ఐటీ, ఎలక్ట్రానిక్ పార్క్ రంగాల్లో ఆర్ఐఎల్ రూ.15 వేల కోట్లు పెట్టుబడులు పెడుతుంది. ఆర్ఐఎల్ తిరుపతిలో ప్రపంచ శ్రేణి మౌలిక సౌకర్యాల తయారీ యూనిట్‌ను నెలకొల్పుతుంది. రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపి) నిర్మాణానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి సురేష్ ప్రభు భాగస్వామ్య సదస్సులో శంకుస్థాపన చేశారు. ఈ రెండు ప్రతిష్టాత్మక సంస్థల క్యాంపస్‌లు కాకినాడలోని జీఎంఆర్ ప్రత్యేక ఆర్థిక మండలిలో నెలకొల్పబడతాయి. ఇవన్నీ చూసి ఆంధ్రప్రదేశ్ వెలగిపోతోందను కుంటే పొరబాటే..ఇక్కడ ఈ పరిశ్రమలన్నీ నెలకొల్పబడేలంటే పారిశ్రామిక వేత్తలను ఆకర్షించేందుకు ప్రత్యేక హోదా తప్పనిసరి .. అప్పుడే రాష్ట్రంలోని నిరుద్యోగుల కలలు సాకారమవుతాయి.




## 7న చలో విద్యుత్‌సౌధ

**ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక**


**రాజధాని ప్రతినిధి, అమరావతి :** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 7వ తేదీన చలో విద్యుత్‌సౌధ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఐక్యవేదిక తీర్మానం చేసింది. ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సమావేశం దాసరిభవన్‌లో జరిగింది. సమ్మెను ఉధృతం చేసిన కార్మికులు, జిల్లా నాయకత్వాలకు కమిటీ అభినందనలు తెలిపింది. ప్రభుత్వం చర్చల పేరతో కాలయాపన చేస్తుందే తప్ప సమస్య పరిష్కారానికి ముందుకు రావడం లేదని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటం, డిమాండ్ల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకోవాలని కమిటీ డిమాండు చేసింది. ఈ సమావేశంలో ఐక్య వేదిక చైర్మన్ పి.కాశీమధుబాబు, సెక్రటరీ జనరల్ ఎం బాలకాశీ, కన్వీనర్ ఎస్వీ రమణమూర్తి, కోశాధికారి సి.చంద్రశేఖర్, వైస్ చైర్మన్లు వి.గంగయ్య, బీవీ సురేష్, వి బాబీ, చీఫ్ కో-ఆర్డినేటర్ జె హారతి, కన్వీనర్ కట్టా నాగరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.


**భవిష్య కార్యాచరణ- తీర్మానాలు**

మార్చి 2వ తేదీ నుంచి 4 వరకూ అన్ని జిల్లా కేంద్రాలు, జెన్‌కోల వద్ద రిలే నిరాహారదీక్షలు జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్ల వద్ద ధర్నాలతోపాటు వంటావార్పు కార్యక్రమాలు చేయడం మార్చి 4వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో నిరవధిక నిరాహారదీక్షలను విజయవాడ లెనిన్‌సెంటర్ వద్దనున్న ధర్నా చౌక్‌లో ప్రారంభమవుతాయి. ఈ దీక్షలో ఐక్యవేదిక రాష్ట్ర అగ్ర నాయకత్వం కూర్చుంటుంది. అన్ని జిల్లాల్లో ఐక్యవేదిక జిల్లా నాయకత్వాల ఆధ్వర్యంలో ఆయా జిల్లా కేంద్రాల్లో జరుగుతాయి.

# మూడేళ్లు :13వేల కోట్ల స్కాంలు

- చెక్కుడుగాళ్ల ఆస్తులకు చెక్
- త్వరలో కొత్త చట్టం : కేంద్రం యోచన







**న్యూఢిల్లీ :** కోట్లకు కోట్లు బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టి లేదా బ్యాంకులను మోసం చేసి విదేశాలకు చెక్కేస్తున్న రుణ ఎగవేతదారులకు ప్రభుత్వం షాకివ్వబోతుంది. ఆర్థిక నేరగాళ్లకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చట్టం తీసుకొస్తోంది. 'ది ఫ్యుజిటివ్ ఎకనామిక్ అఫెండర్స్ బిల్లు' పేరుతో దీన్ని త్వరలోనే ప్రవేశపెట్టబోతుంది. ఈ చట్టం ద్వారా నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారు బ్యాంకులకు భారీగా కన్నం వేసి విదేశాలకు పారిపోతే, వారి ఆస్తులను అమ్మే చట్టం స్పెషల్ కోర్టు ద్వారా అన్ని బకాయిలను వెంటనే రికవరీ చేసుకునేలా ఈ బిల్లు సహకరించనుంది. విదేశాలకు పరిపోయినప్పటికీ వారు ఏం దాచలేరని కచ్చితంగా ఇక్కడ అన్ని ఆస్తులను విక్రయించే అధికారం దక్కించుకునేలా ఈ బిల్లు తోడ్పడనుంది. గత సెప్టెంబర్‌లోనే కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ ముసాయిదను ఆమోదించింది. పీఎన్‌బీ కుంభకోణం నేపథ్యంలో ఈ బిల్లును అమలులోకి తేవాలని మోడీ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మార్చి 6 నుంచి జరుగుబోతున్న తదుపరి బడ్జెట్ సెషన్లలో దీన్ని ఆమోదించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఒక్కసారి ఈ బిల్లు ఆమోదిస్తే, దర్యాప్తు సంస్థ విదేశాలకు పారిపోయిన రుణ ఎగవేతదారులు, బ్యాంకులకు మోసాలకు పాల్పడిన ఆర్థిక నేరగాళ్ల ఆస్తులను ఎలాంటి దాడులు చేయకుండానే స్వాధీనం చేసుకోవచ్చు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ కూడా ఈ చర్యలను అమలు చేయాల్సి ఉంటుంది.

దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థలో మోసాలు, కుంభకోణాలు ఆర్థిక లావాదేవాలకు సామాన్య ప్రజలు ఇక్కట్లు పడుతుండగా, కార్పొరేట్‌లు, పారిశ్రామి వేత్తలకు మాత్రం అద్భుత వరంగా మారింది, రుణాల మాయజాలం యథేచ్ఛగా నడుస్తోంది. వరుస కుంభకోణాలు, మోసాలతో ఇప్పటికే పలు బ్యాంకులు అస్తవ్యవస్థమయ్యాయి. బ్యాంకుల ఉన్నతాధికారులు, బడా బాబులు కుమ్మక్కై కోట్లు క్లొగొట్టి దేశం దాటించేస్తున్నారు. ఈ విషయంలో అవినీతిరహిత పాలన అంటూ చెప్పుకొస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై అనుమానాలు బలపడుతున్నాయి.

విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, విక్రమ్ కొఠారి.. బ్యాంకులకు రుణ ఎగవేతదారులు. ప్రభుత్వరంగ బ్యాంకులలు (పీఎస్‌యూ)కు వేల కోట్ల రైపాలయలకు టోపి పెట్టారు. వీరి కుంభకోణాలే బయటికొచ్చానుకుంటే అసలు వేల సంఖ్యలో జరిటిన మోసాలు, స్కామ్‌లు కనుమరగై పోయాయి. 2014 నుంచి 2017 వరకు కేవలం మూడుళ్ల వ్యవధిలోనే భారత బ్యాంకుల్లో 12,787 కు పైగా కుంభకోణాలను గుర్తించారు. కేవలం ప్రభుత్వ రంగ బ్యాంకులలోనే కాదు. ప్రైవేటు బ్యాంకింగ్ రంగంలో 2016-2017 కు కేవలం ఏడాది కాలంలో కుంభకోణాల కారణంగా భారతీయ బ్యాంకులు రూ. 16,789 కోట్లు నష్టపోయాయని పార్లమెంటుకు అనేక రాతపైర్వక ప్రత్యుత్తరాల్లో ప్రభుత్వం పేర్కొన్న తాజా గణంకాలివి. 2014 నుంచి సగటున ఏడాదికి 4 వేల బ్యాంకు కుంభకోణాలు జరుగుతున్నట్లు గుర్తించబడలేదు. అయితే బ్యాంకింగ్ వ్యవస్థలో జరుగుతున్న వాస్తవ మోసాల సంఖ్య ఇంకా నిర్ధారించబడలేదు. చాలా ఏళ్లుగా ఇదే పరిస్థితి పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) వ్యవహారం మాదిరిగానే చాలా కేసుల దర్యాప్తు అసంపూర్తిగానే ఉంది. పీఎన్‌బీ కుంభకోణంలో మాజీ బ్యాంకు అధికారితో కలిసి వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ రూ. 11,400 కోట్లకు టోపీ పెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. 2011 నుంచి ఏడేళ్ల కాలానికిపైగా కొనసాగిన ఈ కుంభకోణం ఈ ఏడాది జనవరిలో బట్టబయలైంది. కానీ ఇది ఒక్కసారి బహిర్గతమైన తర్వాత ఈ అంశంపై ప్రజల మధ్య చర్చనీయంశ కావడంతోపాటు వార్తా కథనాలూ ప్రచురితమవుతూ వస్తున్నాయి. ఇదిలాఉండగా కేవలం రెండు వారాల్లో మరో కుంభకోణం చోటుచేసుకుంది. ఒక వజ్రాల వ్యాపారి ద్వారా ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్‌కు రూ. 390 కోట్ల నష్టం జరిగింది. ఇది వెలుగుచూసిన తర్వాత బంగార ఆభరణాల ఎడుమతి సంస్థ ద్వారకా దాస్ సేఠ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. 2014-16లో తగ్గినప్పటికీ, 2016-17లో తిరిగి ఊపందుకున్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఈ మూడేళ్లలో మొత్తం 8,622 కుంభకోణాలు జరగగా, ప్రైవేటు బ్యాంకుల్లో 4,156గా చోటుచేసుకున్నాయి. పీఎన్‌బీ కుంభకోణం నేపథ్యంలో బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరించాలంటూ పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులు డిమాండు చేశారు. అయితే దీనికి పార్లమెంటు అనుకూలంగా లేదని కేంద్ర ఆర్థిక మంత్రి చెప్పారు. దేశంలో అతిపెద్ద బ్యాంకుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అత్యధిక మోసం కేసులు జరగగా, తర్వాతి స్థానంలో బ్యాంకు ఆఫ్ బరోడా ఉంది. ప్రైవేటు బ్యాంకుల వివరాలు మాత్రం అందుబాటులో లేవు. నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ)లకు అదనంగా ఈ బ్యాంకు మోసాలున్నాయి. 2017, సెప్టెంబరు చివరి నాటికి భారత్‌లో మొత్తం మొండి బకాయిలు రూ. 9.46 లక్షల కోట్లుగా ఉన్నట్లు ఒక నివేదిక పేర్కొంటోంది. నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏలు) ఖాతాల కారణంగానే ప్రభుత్వరంగ బ్యాంకులు ఎక్కువగా నష్టపోతున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శివప్రతాప్ శుక్లా తెలిపారు.

# 5న చర్చలకు ఢిల్లీ రండి

- విభేదాలు లేకుండా పరిష్కరించకుందాం
- సీఎం చంద్రబాబుకు అమిత్ షా ఆహ్వానం
- ఆహ్వానాన్ని తిరస్కరించిన చంద్రబాబు
- కేంద్ర మంత్రి సుజనా బృందాన్ని పంపేందుకు నిర్ణయం



**న్యూఢిల్లీ :** విభజన సమస్యలపై కేంద్రం పై పోరాటానికి నిర్ణయించుకున్న ఏపీ సర్కారుకు కేంద్రంలోని బీజేపీ నుంచి ఆహ్వానం వచ్చింది. సాక్షాత్తూ బీజేపీ చీఫ్ అమిత్‌షానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వయంగా ఫోన్ చేసి చర్చలకు రావాలని అమిత్‌షా సూచించగా చంద్రబాబు తిరస్కరించారు. మా పోరాటం మీపై కాదు. ప్రజల డిమాండ్లను నెరవేర్చేందుకు పోరాడుతున్నాం' అని అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం అయితే కేంద్ర మంత్రి సుజనా చైదరితో పాటు ఎంపీల బృందాన్ని కేంద్రంతో చర్చించేందుకు ఢిల్లీకి పంపుతామని స్పష్టం చేశారు. కానీ ఏపీ ముఖ్యమంత్రి వస్తేనే మంచిదని అమాత్‌షా సూచించినప్పటికీ చంద్రబాబు బీజేపీ ఆహ్వనన్ని సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం విభజన నుంచి ఏపీకి చెందిన ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా వామపక్ష పార్టీలు, వైసీపీ, టీడీపీ ఎంపీలు కూడా ఆందోళన చేస్తున్న విషయం విదితమే. విభజన హామీలు నెరవేర్చకపోవటం, ప్రత్యేక హోదా ఇవ్వకపోవటం, ఏపీపై నిందలు వేయటం సరికాదని అమిత్‌షా వద్ద చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారని, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు వ్యవహారాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలిసింది. కాగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తొలి విడత చివరి వారం రోజులు కూడా ఎలాంటి చర్చలకు నోచుకోలేదు. మార్చి 5 నుంచి ఏప్రిల్ 6 వరకు సమావేశాలు జరనున్నాయి. ఈ నేపథ్యంలో సమావేశాలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున భాగస్వామ్య పక్షం టీడీపీని ప్రసన్నం చేసుకునేందుకు బీజేపీ ఈ రకమైన ఎత్తుగడ అవలంబిస్తోందని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఈ సమావేశాల్లో కేంద్రం నుంచి సరైన స్పందన రాకపోతే ఎన్‌డీఏ నుంచి కూడా బయటకు రావాలనే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు తెలిసింది. ఏప్రిల్ తొలి వారంలో తమ పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ ఎంపీలు కూడా నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే కేంద్రం నుంచి ఈలోగానే ఏమైనా ఆకర్షణీయమైన ప్రకటన వస్తుందా లేక బీజేపీ, టీడీపీ మధ్య ప్రత్యక్ష పోరు ప్రారంభం కానున్నదా అనేది తేలిపోనున్నది.

## మార్చి 25న ఆందోళన

**వైద్యరంగాన్ని నీరుగార్చే బిల్లుకు వ్యతిరేకంగా...**

**ఐఎంఏ జాతీయ అధ్యక్షులు రవీంద్ర వాంకేడర్**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ వైద్యరంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు రవీంద్ర వాంకేకల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఏర్పాటు చేయసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వైద్య విధానాన్ని కేంద్రప్రభుత్వం నీరుగార్చే విధంగా బిల్లులు ప్రవేశ పెట్టాలనుకోవడం దుర్మార్గమన్నారు. దీనివల్ల దేశంలో నిరుపేదలకు వైద్యం దూరమయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వైద్య విధానంలో తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఐఎంఏ వైద్యులు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. వైద్య విధానంలో ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా మార్చి 25వ తేదీన దేశంలో 1750 ఐఎంఏ బ్రాంచిలకు చెందిన వైద్యులు ఆందోళనలో పాల్గొంటారని తెలిపారు. కన్యాకుమారి నుండి ఢిల్లీ వరకూ వైద్యులతో యాత్ర నిర్వహిస్తామన్నారు.

ప్రధానంగా 5 సంవత్సరాలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఎంబీబీఎస్ చదివిన వైద్యులను కాదని, ఆయుష్‌లో పట్టాపొందిన వారికి ఆరు నెలల శిక్షణను ఇచ్చి వారిని అలోపతి వైద్యులుగా గుర్తి చాలను కోవడం సమంజనం కాదన్నారు. ప్రెస్‌మీట్‌లో ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షులు ఎ. రాజేంద్ర, విజయవాడ అధ్యక్షులు యం.యస్., బోస్ రఫిక్ సంఘ్వీ, డా॥ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ఎంపీల జీతాలు

**నియోజకవర్గ అలవెన్స్ రూ. 60వేలు**

**ఫర్నీచర్ అలవెన్స్ రూ. లక్షం కేంద్ర కేబినెట్ ఆమోదం**

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ సభ్యుల జీతాల పెరిగాయి. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎంపీల నియోజకవర్గ అలవెన్సు, ఫర్నీచర్ అలవెన్సు, కమ్యూనికేషన్ వ్యయాలు గణనీయంగా పెరగనున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎంపీలకు నియోజకవర్గ అలవెన్స్‌ను నెలకు రూ. 45,000 నుంచి రూ. 60,000కు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. ఒక్కసారి ఫర్నీచర్ అలవెన్స్‌ను ప్రస్తుతం ఉన్న రూ. 75,000 నుంచి లక్ష రూపాలకు పెంచాలని మంత్రిత్వం శాఖ ప్రతిపాదించింది. ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఎంపీల జీతాలు ద్రవోల్బణానికి అనుసంధానించి ప్రతి ఐదు సంవత్సరాలకు సవరించే విధంగా శాశ్వత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మూలవేతనంతో కలిపి ఎంపీలకు నెలకు రూ. 50,000 రెమ్యునరేషన్ చెల్లిస్తున్నారు. ఇతర ప్రోత్సాహకాలతో పాటు రూ. 45,000 నియోజకవర్గ అలవెన్స్ ఇస్తున్నారు. కేంద్రం నెలకు ఒక్క ఎంపీ కోసం రూ. 2.7 లక్షలు వెచ్చిస్తోంది. ఇప్పటి వరకు స్పీకర్ మినహా లోక్‌సభలో 536 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు నామినేట్ అయిన ఆంగ్లో- ఇండియన్లు 8 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రాజ్యసభ్యులు 239 మంది సభ్యులు ఉన్నారు.

## 9 నుంచి ఫ్రాన్స్‌అధ్యక్షుడి పర్యటన



**న్యూఢిల్లీ :** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ఈ నెల 9వ తేదీ నుంచి 4 రోజులపాటు భారతదేశంలో పర్యటించనున్నారు. భారత విదేశాంగశాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేసింది. అంతర్జాతీయ సోలార్ అలయన్స్ సదస్సులో పాల్గొనేందుకు అయన భారతదేశంలో పర్యటిస్తున్నారు. ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ ల్లాండె 2016లో రిపబ్లిక్‌డే ఉత్సవాలకు హాజరయ్యారు. ఆయన స్థానంలో ఎన్నికైన మాక్రాన్ మొదటిసారిగా భారతదేశంలో పర్యటిస్తున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడి 2017 జూన్‌లో ఫ్రాన్స్‌లో పర్యటించి మాక్రాన్‌తో సమావేశమయ్యారు. మాక్రాన్ ఎన్నికైన నెలరోజుల తరువాత ఇరువురి నేతలు సమావేశమయ్యారు. మాక్రాన్ ఈనెల 10వ తేదీన నరేంద్రమోడీతో కలిసి ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతారు.

## జైట్లీవి పచ్చి అబద్ధాలు

**అవసరమైతే కోర్టుకు: టీడీపీ**

**అమరావతి :** ఏపీకి ఏం సాయం చేయాలన్న దానిపై ఒక ఫార్ములా పంపించామని అరుణ్ జైట్లీ చెప్పడం పచ్చి అబద్ధమని ఎంపీలు తోట నరసింహం, రామ్మోహన్ నాయుడు, గల్లా జయదేవ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు అన్నారు. కేంద్ర మంత్రిగా ఉండి ఇలాంటి అబద్ధాలు ఆడడం సరికాదన్నారు. ఏం ఫార్ములా ఇచ్చారో ప్రజలకే చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం తరపున తీవ్రంగా నిరసన తెలిపినా, పార్లమెంటులో ఆందోళన చేసినా ఇప్పటివరకూ కేంద్రం ఏ స్పష్టతా ఇవ్వలేదని విమర్శించారు. ఈసారి పార్లమెంటులో గట్టిగా నిలదీస్తామని ఉద్ఘాటించారు.చట్టబద్ధమైన హామీలు అమలు చేయకపోవడంపై అవసరమైతే కోర్టుకు కూడా వెళతామని గల్లా జయదేవ్ ప్రకటించారు.

## రేపటి నుంచి 'చిన్నారి పలకరింపు'

**రాజధాని ప్రతినిధి,తుళ్లూరు :** ఈ నెల 5వ తేదీనుంచి చిన్నారి పలకరింపు పేరుతో ప్రతిఇంటికి వెళ్ళి 0-5 ఏళ్ళ పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని వైద్యాధికారి రమాదేవి చెప్పారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణను రూపొంది ంచిందన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ నెల 9వ తేదీనుంచి ఆశాలు, అంగన్‌వాడీలు ఇంటింటికీ తిరిగి రోజుకు 10 కుటుంబాలలోని 0-5 ఏళ్ళ పిల్లల ఆరోగ్య స్థితిగతులపై సర్వే నిర్వహించాలన్నారు. గ్రహణమొర్రి, ఇమ్యునైజేషన్, వైకల్యం తదితర అనారోగ్య సమస్యలను గుర్తించి నమోదుచేయాలన్నారు. అనారోగ్య సమస్యలున్న వారికి నిర్దేశిత సమయాలలో తగు వైద్యసహాయం, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం తొలివిడతగా 5వ తేదీనుంచి 9 వరకు, 14 నుంచి 31 వరకు నిర్వహిస్తామన్నారు. అనారోగ్య పరిస్థితులతో పాటు టీకాలుసక్రమంగా వేయించారో లేదో తెలుసుకోవాలని చెప్పారు.

# బీజేపీ హవా

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులలో ఎలాంటి సదుపాయాలూ, ఆస్తులూ లేకుండా సుదీర్ఘకాలంగా ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన ఏకైక సీఎం ఆయనే. ఆయన ఆస్తి 432 చదరపు అడుగుల్లోని చిన్న ఇల్లు. అది కూడా తల్లి నుంచి సంక్రమించిందే. సొంత కార్లు లేవు. ఇది ఆయన ఎన్నికల్లో అఫిడవిట్‌లో లో ఇచ్చిన లెక్కలే కాదు. వాస్తవంగా ఉన్నవి కూడా అవే.రహస్యమేమీ లేదు. ఆయనకు ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీలను, వేతనాన్ని కూడా పార్టీకి ఇస్తారు. పార్టీ పూర్తి కాల కార్యకర్తల్లా గానే ఇంటి ఖర్చులకు ఐదు వేలు మాత్రం పార్టీ నుంచి తీసుకుంటారు. ఆయన భార్య పేరుతో కొంత డిపాజిట్ ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఆమె రిటైరయ్యాక వచ్చిన సొమ్మది. అవి కాకుండా ఆమెకున్న ఆస్తి 20 గ్రాముల బంగారం. ఆమె కూడా నిరాడంబరంగా ఉండడానికే ఇష్టపడతారు. తనకున్న నిరుపేద ముఖ్యమంత్రి హోదాను ఆనందంగా స్వీకరిస్తానని మాణిక్ సర్కార్ చెబుతున్నారు. సామాన్యుడుగా జీవించడానికి ఇష్ట పడతానని తన గురించి తన పేదరికం గురించి వచ్చే వార్తలను ఆస్వాదిస్తానంటున్నారు. తనపాలనలో ఏదీ రహస్యం ఉండదని సాధ్యం కాగల వాగ్ధానాలను మాత్రమే ఇస్తానని, సాధ్యం కానీ హామీలను ఇవ్వకపోవడమే తన విజయ రహస్యమని అంటుండేవారు.

ఆధునిక రాజకీయాలలో ఇంత నిరాడంబరంగా ఉండడం మాణిక్ సర్కార్ కే సాధ్యమయ్యింది. ఆర్థికంగా పేద వాడే, కానీ, నీతి నిజాయితీ తో కూడిన పాలన అందించడంలో ఆయన కుబేరుడే. అందుకే ఆ చిన్న రాష్ట్ర ప్రజలు ఆయనకు నాలుగు పర్యాయాలు అధికారాన్నిచ్చారు.

గతంలో నిరాడంబర ముఖ్యమంత్రిగా త్రిపురలోనే చరిత్ర సృష్టించిన నృపేన్ చక్రవర్తి ఆదర్శ వారసత్వాన్ని మాణిక్ సర్కార్ కొనసాగిస్తున్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి వామపక్ష రాజకీయాలలో ఎదిగిన మాణిక్ సర్కార్ ప్రజాజీవితం ఉన్నత విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. రాజకీయ నాయకులందరికీ ఆయన జీవితం ఆదర్శమైతే భారతదేశం ప్రపంచంలోనే సంపన్న దేశం అవుతుంది.



కుండ కొన్నారా...

ఎండకాలం వచ్చేసింది అంటే కొత్త కుండ కొనాలనిపిస్తుంది. రాజధాని ప్రాంతంలో సైకిల్ మీద మట్టి కుండలు వీధి వీధికి తిరిగి అమ్ముతున్నారు. ఫ్రిజ్ నీటికంటే కుండ నీళ్లే ఎంతో ఆరోగ్యమని డాక్టర్లు చెబుతున్నారు.

# లింగవివక్షలేని భారతావనే ధ్యేయం

## మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా...



మహిళా దినోత్సవాన్ని అనేక దేశాలు మొదట్లో వేరు వేరు రోజుల్లో ఆచరించేవారు. జర్మన్ సామ్యవాది లూయిస్ జియట్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా సహ జర్మన్ సామ్యవాది క్లారా జెట్కిన్ సమర్థించారు. 17 దేశాలనుండి వచ్చిన 100 మహిళలు మహిళలకు ఓటుహక్కుతో పాటు సమానహక్కులు సాధించడానికి వేదిక కావాలని నినదించారు. దీంతో 1911 మార్చి 19న పదిలక్షలమందిపైగా మహిళలు ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ స్విట్జర్లాండ్ దేశాలలో మహిళా దినోత్సవం ఆచరించి, ఉపాధిలో లింగ విచక్షణ పద్ధతులను ప్రతిఘటించారు.

1914 నుంచి మార్చి 8న మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు. 1914 లో జర్మనీ చైనాలు మహిళాదినోత్సవాన్ని జరుపుకున్నాయి. చైనా మహిళలకి ఆ రోజు సగం సెలవు ప్రకటించింది. 1977 తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత సంతరించుకుంది. అదే ఏడాది మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపంచ శాంతి దినంగా ప్రకటించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ పిలుపునిచ్చింది.

ఆమె

**మహిళా హక్కుల పోరాటం**

భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్ లో అనసూయా సారాభాయ్ టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ పేరుతో కార్మికసంఘం ప్రారంభించింది. భారత కార్మికోద్యమంలో కార్మిక స్త్రీలను సంఘటితం చేసిన మహిళా నేతలలో సుశీలా గోపాలన్, విమలారణదివే, కెప్టెన్ లక్ష్మిసెహగల్, అహల్యారంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ప్రముఖులు. ఈ పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం తరువాత కార్మికుల బ్రతుకులు మెరుగయ్యాయి. కార్మికుల పని పరిస్థితులు, వేతనాలు మరియు మహిళా కార్మికుల గురించి చట్టాలను చేశారు. 1991లో ప్రారంభమైన సరళీకరణ విధానాల ప్రభావంతో ప్రైవేటు రంగం బలపడడంతో మహిళా కార్మికుల చట్టాల అమలు కుంటుబడుతోంది. ప్రతి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఆ ఏడాది మహిళలకోసం ఏ అంశంతో పని చేస్తారో ఐక్యరాజ్యసమితి ప్రకటిస్తోంది. మానవ హక్కులే మహిళా హక్కులని, మహిళలపై హింసలేని ప్రపంచం ఉండాలని, లింగసమానత్వం కోసం కృషి చేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపు నిచ్చింది. సమాన విద్య, శిక్షణ, మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ యాక్సెస్, గ్రామీణ మహిళా సాధికారత, పేదరికం , ఆకలి నిర్మూలన కోసం పని చేయాలని నిర్ణయించుకుంది. 2011 మార్చి 8 న ఈ దినోత్సవ వేడుకలు 100 వసంతాలు పూర్తి చేసుకున్నాయి . అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా మార్చి 2011 ని "మహిళల చారిత్రక మాసం"గా ప్రకటించారు. దేశ చరిత్ర నిర్మాణంలో మహిళల పాత్రని గుర్తించాలని అమెరికన్లకు పిలుపునిచ్చారు. రాజ్య కార్యదర్శి హిల్లరీ క్లింటన్ ఈ సందర్భంగా "100 మహిళల ఇన్షియేటివ్: అంతర్జాతీయ ఎక్స్ఛేంజెస్ ద్వారా మహిళలు, బాలికల సాధికారత",గా ప్రారంభించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచార, లైంగిక వేధింపులను అరికడుతూ తీసుకుంటున్న నివారణ చర్యలపై ఎటువంటి జాప్యం చేయకూడదని తమ రాజ్యాలకు పిలుపునిచ్చారు. 'మహిళా సమానత్వమే అందరికీ హితం" అనేనినాదంతో అమెరికా మిగతా దేశాలతో కలసి ముందుకెళు తోంది. లింగవివక్ష లేని భారతావని కోసం మన మంతా కృషి చేద్దాం.

## కాలమ్

### లీడర్‌కి ఉండాల్సిన లక్షణాలు



- గతాన్ని వదిలేయాలి.
- నేర్చుకోవడం అపొద్దు
- మనసులో ఉన్న విషయం బయటకు చెప్పాలి.
- ఈగో వదిలేయాలి.
- బాధ్యత సక్రమంగా నిర్వర్తించాలి.
- తప్పును కూడ శాంతంగ చెప్పాలి.
- ఎవరైనా బాదలో ఉంటే ఓదార్పు ఇవ్వాలి.
- బాదలో ఉన్నా వారికి బరోస ఇవ్వాలి. అన్ని సందర్భాలనీ స్వీకరించాలి.
- ఎంత కటిన నిర్ణయం ఆయన తీసుకునే ధైర్యం ఉండాలి.
- మార్గ దర్శకుడు కావాలి. ఎల్లప్పుడు నవ్వుతూ ఉండాలి.
- సమస్యలపై కాంప్రమైజ్ అవ్వకూడదు.
- తన అనుచరుల కంటే ఒక అడుగు ముందు ఉండాలి.
- తన అనుచరులకు ఎల్లప్పుడూ అభినందనలు తెలుపుతుండాలి
- తను ఉన్న చోట్ల నాయకత్వ లక్షణాన్ని ప్రదర్శిస్తూ ఉండాలి.

సమాజం నుండి ఎల్లప్పుడూ నేర్చుకుంటూ, ఎల్లప్పుడూ ఎంతోకొంత ఇస్తూనే ఉండాలి. అనుచరుల ఎదుగుదలను కోరుకునే వాడైఉండాలి. అడ్డుకోకూడదు.

### ముగ్గురు మహిళలు

ముగ్గురు మహిళలు నీటి కొళాయి దగ్గర మాట్లాడుకుంటూ నీళ్ళు పట్టుకుంటున్నారు.

ఇంతలో ఒకావిడ కొడుకు రావడం చూచి మావాడ కార్పొరేట్ స్కూల్ లో ఇంగ్లీష్ మీడియం చదువుతున్నాడని గొప్పగా చెప్పింది!


కొంత సేపటి తర్వాత రెండో ఆవిడ కొడుకొచ్చాడు...మావాడ సి.బి.ఎస్.సి చదువుతున్నాడని గొప్పలు పోయింది ఆ మహిళ!

తర్వాత మూడవ మహిళ కొడుకొచ్చాడు... వస్తూనే నీటి బిందె తన భుజంపై కెత్తుకొని రామ్మా వెళ్దాం అని అమ్మ చేయి అందుకున్నాడు...

ఆ అమ్మ నాబిడ్డ సర్కారీ పాఠశాలలో చదువుతున్నాడని సగర్వంగా చెప్పింది!!!

తమ బిడ్డలు ఎక్కడ చదువుతున్నారనేది ముఖ్యకాదు!

సంస్కారంతో తమకూ, సమాజానికీ ఉపయోగపడుతున్నారా?లేదా? అనేది ముఖ్యం!!




ఒకవైపు బ్యాంకులను దోచుకుపోయి విదేశాల్లో హాయిగా కాలం వెళ్లబుచ్చుతున్న బడాబాబులు.. మరోవైపు ఆకలిమంటలకుతాళలేక చిన్న చిన్న దొంగతనాలు చేసి ప్రాణాలు కోల్పోతున్న నికృష్ట జీవులు.. దేశంలో ఆర్థిక అంతరాలు దారుణంగా పెరిగిపోయాయన్నది మన కళ్లకు కడుతోంది. వ్యాపారాల విస్తరణ కోసం అంటూ పారిశ్రామిక వేత్తలు వేల కోట్ల రూపాయలు ఎగనామం పెడుతున్నారు. బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులు రూ. 10 లక్షల కోట్ల వరకు ఉన్నాయి. ఇవి కాక అంబానీ, ఆదానీలు లక్షల కోట్లలో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నాయి. వారిని పట్టుకుంటానికి బ్యాంకులు, ప్రభుత్వం మీన మేశాలు లెక్కిస్తున్నాయి. వీరిని బయటకు తెచ్చేందుకు నిజాయితీగా కష్టపడిన ఆర్బీఐ గవర్నర్ రఘురామ్ రాజన్‌ను దిగ్విజయంగా సాగనంపారు. అయితే మతిస్థిమితం సరిగా లేని ఒక గిరిజన యువకుడు మధు ఆకలిగా ఉండటంతో కేజీ బియ్యం, 100 గ్రాముల కొత్తిమీర కారం, రెండు ఉల్లిపాయలు, రెండు కోడిగుడ్లు, రెండు కట్టల బీడీలు, ఒక టార్చిలైటు దొంగిలించాడని దుకాణాదారులు, స్థానికులు మధును కట్టేసి కొట్టారు..కొందరు దుర్మార్గులు అతన్ని కట్టేసి సెల్ఫీలు కూడ దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని విడిపించి జీపులో ఆసుపత్రికి తరలిస్తుండగా, పెద్దవాంతి చేసుకొని పడిపోయాడు... ఆసుపత్రిలో అతన్ని పరిశీలించిన డాక్టర్లు మార్గమధ్యంలో మృతి చెందాడని నిర్ధారించారు. ఈ ఘటన కేరళలో జరిగింది. ఈ హృదయ విదారక సంఘటనపై అనేకులు స్పందించారు. కేరళ సూపర్ స్టార్ మమ్ముట్టి తన తమ్ముడిని చంపేశారంటూ ట్విటర్‌లో తనన ఆవేదనను పంచుకున్నాడు. మనిషి అంటే నీట్‌గా తయారవడం తినడం, పండుకోవడం కాదు.. కాస్త మానవత్వాన్ని ప్రదర్శించడం...

## దుల్హాన్‌లో దోపిడీ

- పెండింగ్‌లో దరఖాస్తులు
- సక్రమంగా అమలుకాని సంక్షేమ పథకాలు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** దుల్హాన్ పథకం ఇచ్చేది రూ. 50వేలు.. దరఖాస్తు నుంచి సంబంధిత పత్రాలు దాఖలు చేసేందుకు కార్యాలయాలు, నేతల చుట్టూ తిరగుతున్నా సకాలంలో నిధులు మంజూరు కావటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ పేదలు వివాహం చేసుకుంటే వివాహ ఖర్చుల నిమిత్తం పెళ్ళి కమార్తెకు ఆర్థిక సహాయం అందేలా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. పేద కుటుంబంలో యువతి వివాహం నిశ్చితార్థం కాగానే ఆర్థిక సహాయం కోసం ఆన్‌లైన్‌లో సంబంధిత ఆధారపత్రాలతో దరఖాస్తు చేయాల్సి ఉంది. ఆ తర్వాత సదరు దరఖాస్తు సంబంధిత తహశీల్దార్‌కు అందించాలి. ఇక దరఖాస్తుదారుడు ఆ కార్యాలయం చుట్టూ తిరగటం, అడిగిన వారికి సమర్పించుకోవటం జరుగు తోంది. రెవెన్యూ కార్యాలయాల్లో అడిగే మామూళ్ళు సామాన్యులు ఇచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ ఇచ్చుకున్నా కూడా రెవెన్యూ కార్యాల యాల్లో సిబ్బంది 'మాకేంటి' అంటూ దరఖాస్తులను నొక్కిపెట్టి ఉంచుతారు. తిరిగి అక్కడకు చేరుకొని మామూళ్ళు ముట్టచెప్పిన తర్వాత సదరు దర ఖాస్తులను జిల్లా మైనార్టీశాఖ అధికారి మంజూరు చేసి మైనార్టీ కమిషనరీ కార్యాలయానికి పంపుతారు. ఆ తర్వాత ఆర్థిక సహాయం పెళ్ళికుమార్తె అకౌంట్‌కు మంజూరు చేస్తారు. అయితే ఇదంతా జరిగేటప్పటికీ పుణ్యకాలం పూర్తవుతుంది. దరఖాస్తు చేసుకున్న పెళ్లికుమార్తె వివాహ జరిగిపోతుంది. సమయానికి మాత్రం ఆర్థిక సహాయం అందదు రాష్ట్రంలోని 13 జిల్లాలలో జిల్లాకు వేయి నుండి 1500 లు దరఖాస్తులు ఇప్పటికి మంజూరు చేసి ఉంటారని సమాచారం. అయితే చాలా జిల్లాల్లో దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పథకానికి సంబంధించి నిధులను ప్రభుత్వం మూడు నెలలకు ఒకసారి విడుదల చేస్తుంది. విడుదల చేసిన నిదులు సరిపోకపోతే నెలల తరబడి ఆ దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటాయి ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి గతేడాది రూ.800 కోట్లు కేటాయించింది. మైనార్టీలకు కార్పోరేషన్ మైనార్టీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను సరిగా అమలు చేయటం లేదని శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నించారు. అందులో దుల్హాన్ పథకం అమలు కూడా సరిగా జరగటం లేదన్నారు. మైనార్టీశాఖలో నిధులు ఉన్నా కూడా దుల్హాన్ లబ్దిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం అందటం లేదని మైనార్టీ పేదలు చెప్తున్నారు. అలాగే మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ సబ్సిడీపై ఇచ్చే రుణాలు, వాహనాలకు రుణ మంజూరులో కూడా తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు దరఖాస్తుదారులు చెప్పుకొస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు మైనార్టీలను ఆదుకొనే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని మైనార్టీ లబ్దిదారులు కోరుతున్నారు.

## కార్పోరేట్ రుణాలపై వేటు వద్దట

**పీఎస్‌బీ కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వానికి సీఐఐ హెచ్చరిక**






**న్యూఢిల్లీ :** పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో జరిగిన రూ.11,400 కోట్ల కుంభకోణాన్ని దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే రుణాలపై వేటు వేయరాదని, ప్రత్యేకించి బ్యాంకుల రుణ వితరణ సామర్థ్యాన్ని పెంచుకుని అధిక వృద్ధిరేటు సాధించేందుకు దేశ ఆర్థిక వ్యవస్థ సిద్ధమవుతున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం ఇటువంటి చర్యలు చేపట్టడం ఎంతమాత్రం మంచిది కాదని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) హెచ్చరించింది. దేశంలో ఆర్థిక మోసాలను నియంత్రించేందుకు మరింత మెరుగైన నియంత్ర వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎస్‌బీ) లో ప్రభుత్వం తన వాటాను క్రమంగా 33 శాతానికి తగ్గించుకోవాలని, ఆర్థిక మోసాలను అరికట్టేందుకు బ్యాంకులపై పర్యవేక్షణను పెంచడం, కార్పొరేట్ పరిపాలనకు సంబంధించిన ఉత్తమ ప్రమాణాలను విస్తరించడం సహా ద్విముఖ వ్యూహాన్ని అనుసరించాలని సీఐఐ సూచించింది. ఆర్థిక రంగంలో వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో పాటు నియంత్రణా సంస్థలు, పారిశ్రామిక రంగం మరింత చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని, ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం, బ్లాక్‌చైన్, బిగ్ డాటా అనలిటిక్స్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నిర్వహణా సామర్థ్యాన్ని పెంచుకోవడం, పీఎస్‌బీల్లో ప్రభుత్వ వాటాను తగ్గించుకోవడం బ్యాంకింగ్ రంగానికి మూడు కీలక పరిష్కారాలని సీఐఐ ప్రెసిడెంట్ శోభనా కామినేని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

**నష్టం ఉండదంటున్న వజ్రాల వ్యాపారులు**

ఇదిలావుంటే, పీఎస్‌బీ కుంభకోణాన్ని దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు రుణ వితరణకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేసినప్పటికీ తమ వ్యాపారానికి పెద్దగా నష్టమేమీ వాటిల్లబోదని సూరత్‌లోని వజ్రాల పరిశ్రమ ప్రతినిధులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ రంగంలోని అతిపెద్ద బ్యాంకుల్లో రెండవదిగా ఉన్న పీఎస్‌బీలో కొద్ది రోజుల క్రితం రూ.11,400 కోట్ల భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటికీ బ్యాంకు రుణాల కోసం వజ్రాల కటింగ్, పాలిషింగ్ విభాగాలకు చెందిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల నుంచి డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నామని వారు తెలిపారు. సూరత్‌లోని దాదాపు 6 వేల డైమాండ్ ప్రాసెసింగ్ యూనిట్లలో సుమారు 100 పెద్ద సంస్థలు మాత్రమే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నాయని, మిగిలిన చిన్న, మధ్యతరహా సంస్థలన్నీ ప్రైవేటు పెట్టుబడిదారుల పైనే ఎక్కువగా ఆధారపడి పనిచేస్తున్నాయని జీజేఈపీసీ (జెమ్స్ అండ్ జువెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) రీజినల్ చైర్మన్ దినేష్ నవాడియా స్పష్టం చేశారు.

## రద్దుచేసుకున్న మహిళల బెర్తులు మహిళలకే

**న్యూఢిల్లీ :** రద్దు చేసుకున్న మహిళా రిజర్వేషన్ బెర్తులను మహిళలకే కేటాయించాలని, దానిలో సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత కల్పించాలని రైల్వే అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం వీటిని ఓపెన్ కేటగిరిలోని వెయిటింగ్ లిస్టుకు బదిలీ చేస్తున్నామన్నారు. అయితే వీటిని మహిళలకు మాత్రమే కేటాయించాలని ఫిబ్రవరి 15న రైల్వేబోర్డు రాత పూర్వక సర్క్యులర్‌ను కమర్షియల్ మేనేజర్లకు పంపింది. సర్క్యులర్ ప్రకారం మహిళా సీనియర్ ప్రయాణీకులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రస్తుతం స్లీపర్ క్లాస్ కోచ్‌ల్లో ఏసీ 3 టైర్ మూడు కింది బెర్తులు, ఏసీ 2 టైర్ రైళ్లలో రెండు బెర్తులు సీనియర్ సిటిజన్లకు కేటాయిస్తున్నారు. వీరిలో 45 ఏళ్లకు పైబడినవారు, గర్భిణీలు ఉన్నారు. పూర్తి ఏసీతో ఉండే రాజధాని, దూరంతో కింది బెర్తులను మహిళలకే కేటాయిస్తున్నారు.

## 9,500 హైరిస్క్ సంస్థలను ప్రకటించిన ఆర్థిక శాఖ


**న్యూఢిల్లీ :** ఆర్థిక మంత్రిత్వశాఖలోని నిఘా వ్యవస్థ 9,500 అధిక ప్రమాదం గల హైరిస్క్ ఆర్థిక సంస్థల పేర్లను ప్రకటించింది. బ్యాంకింగ్ నియమనిబంధనలు పాటించకుండా మనీలాండరింగ్ వ్యతిరేక చట్టాలను ఉల్లఘిస్తున్నయని మంత్రిత్వశాఖ తెలిపింది. ఆర్థిక నిఘాసంస్థ (ఎఫ్ఐయూ) ఈ ఏడాది జనవరకు ఉన్న సంస్థల పేర్లతో ఈ జాబితాను వెల్లడించింది. మనీలాండరింగ్ (పీఎంఎల్ఏ) వ్యతిరేకంగా కోఆపరేటివ్ బ్యాంకులతో సహా ఎన్‌బీఎఫ్‌సీలను వాటి లావాదేవీల సమగ్ర సమాచారం అందించాలని ఎఫ్ఐయూ కోరింది. రూ. 10 లక్షల కంటే ఎక్కువగా ఉన్న లావాదేవీలను పరిశీలించే బాధ్యత ప్రిన్సిపల్ ఆఫీసర్‌దేనని ఆర్థిక శాఖ వర్గాలు పేర్కొన్నాయి. 2016లో పెద్ద నోట్ల రద్దు తర్వాత ప్రజలను జాగరూకులను చేస్తూ, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ (ఎన్‌బీఎఫ్‌సీ) లావాదేవీల అవకతవకలను బహిర్గతం చేయడమే కాకుండా ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరపకుండా ఎఫ్ఐయూ కట్టుదిట్ట చర్యలు తీసుకుంటోందని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. కంపెనీల చట్టాల ప్రకారం నమోదు, వ్యాపార రుణం, అడ్వాన్సులు, షేర్లు, బాండ్లు, డిబెంచర్లు, సెక్యూరిటీలను ఎన్‌బీఎఫ్‌సీ కంట్రోలు చేయనుంది.

## మార్చి 15న బ్యాంకు ఉద్యోగుల సమ్మె లేదు

**ఢిల్లీ :** మార్చి 15న ప్రకటించిన ఉద్యోగుల సమ్మెను పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు ద యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్స్ తెలిపింది. ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో సమ్మె నిర్వహించడం భావ్యం కాదని నిశ్చయించుకొన్నట్లు ఏఐబీఈఏ జనరల్ సెక్రటరీ వెంకటాచలం పేర్కొన్నారు. యూనియన్ నాయకులు నిర్వహించిన సమీక్షలో చర్చించిన అంశాలను ఆయన వివరించారు. పంజాబ్ నేషనల్ కుంభకోణం పట్ల యూనియన్ సభ్యులంతా తీవ్ర విచారం వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరూ ఊహించని రీతిలో జరిగిన ఇలాంటి మోసాలను ఆరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

బ్యాంకు లావాదేవీలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టే బదులు నేరానికి కారకులుగా భావిస్తున్న వ్యక్తులపై మాత్రమే దృష్టిసారిస్తే బాగుంటుందని సూచించారు. బ్యాంకుల పనితీరును పర్యవేక్షించే సంస్థలు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించాయని అన్నారు. ఈ విషయంలో సంబంధిత బ్యాంక్ ఉన్నతాధికారులు పాత్రను కూడా బయట పెట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంకులను ఓ కంట కనిపెడుతూ ఉండాల్సిన రిజర్వ్ బ్యాంక్‌లో కొందరు వ్యక్తులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు.

## నాలుగు నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం




**రాజధాని ప్రతినిధి, రాయదుర్గం :** రాష్ట్రవ్యాప్తంగా పేదలకు నాలుగు నెలల్లో మూడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర గ్రామీణ గృహ నిర్మాణ మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణాలకు 15 రోజుల్లో శంకుస్థాపనల మహోత్సవాన్ని ఆయన కర్నూలు జిల్లా రాయదుర్గం పట్టణంలోని ఆంజినేయస్వామి ఆలయం వద్ద 268 పక్కా ఇళ్లకు ఆయన సామూహిక శంకుస్థాపన చేశారు. రాష్ట్ర గృహనిర్మాణశాఖ ఎండీ కాంతీలాల్‌దండే, ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి, జెడీ చైర్మన్ పూలనాగరాజు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మర్కెట్‌యార్డులో జరిగిన సభలో శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ పనుల ఒత్తిడి లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిసున్నామన్నారు. 2022 నాటికి రాయదుర్గం నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. ఎంపి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. కాంతీలాల్‌దండే మాట్లాడుతూ రానున్న సంవత్సరంలో 10 లక్షల ఇళ్ళ నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్న నేపథ్యంలో ఇప్పటికే నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేశామన్నారు. జూన్ 8వ తేదీ నాటికి 5లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయనున్నామన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం మున్సిపల్ ఛైర్‌సర్పన్ ముదిగల్లు జ్యోతి, వైస్ చైర్మన్ వెంకటేశులు, రాష్ట్ర హౌసింగ్ సీఈ మల్లికార్జున, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలు బేఖాతరు

**రాజధాని వార్తలు ప్రతినిధి, తుళ్ళూరు :** ప్రపంచ స్థాయి రాజధాని అంటూ గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డు పెట్టుకుని రాజధాని రైతులపై దౌర్జన్యం కొనసాగిస్తోంది. భూములు ఇవ్వని రైతుల జోలికి వెళ్ళవద్దని న్యాయస్థానం తేల్చి చెప్పినప్పటికీ ప్రభుత్వం మాత్రం లెక్కచేయకుండా భూమలు ఇవ్వని రైతుల పొలాల్లో ఏకపక్షంగా రోడ్ల నిర్మాణానికి పూనుకుంది. వివరాల ప్రకారం వెలగపూడికి చెందిన రైతు గద్దె మీరా ప్రసాద్ తాత్కాలిక సచివాలయం వెనుక వైపు 214/ఏ సర్వే నెంబరులో ఎకరం 14 సెంట్లు భూమి వుంది. అయితే దానిలో కొంత భాగంలో ముఖ్య మంత్రి బ్లాకు కట్టారు. సీఎం బ్లాకు వెనుకవైపు నిర్మిస్తున్న ఎన్9 రహదారి రాజధానికి భూమి ఇవ్వని రైతు మీరా ప్రసాద్ పొలంలో నుంచి నిర్మించడానికి గత 20 రోజులగా సీఆర్డీఏ అధికారులు ప్రయత్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న ప్రసాద్ తాను లాండ్‌పూలింగ్‌లో భూమి ఇవ్వలేదనీ, నిర్మాణాలు జరగకుండా ఉన్నత న్యాయస్థానం నుంచి స్టే తెచ్చుకున్నానన్నారు. అయినా సీఆర్డీఏ అధికారులు పోలీసులతో వచ్చి రోడ్డు నిర్మాణం జరిపేది ఖాయం అంటూ బాధిత రైతును బట్టలు చించి మరీ పోలీసులు ఈడ్చేశారు. ఇదిలా ఉండగా సీఆర్డీఏ డిప్యూటి కలెక్టర్, తుళ్ళూరు పోలీసులకు మధ్య అరగంట పైగా హైడ్రామా నడిచింది. తొలుత కలెక్టర్ రోడ్డు పనిని తాను చేయమనలేదని, పోలీసులే చేయిస్తున్నారని అనడంతో పోలీసులు ఖంగుతిన్నారు. మళ్లీ మాటమార్చిన డిప్యూటీ కలెక్టర్ ముందు నిర్మాణం గురించి ఆదేశించినప్పటికీ ఆపేయమని కూడా చెప్పామన్నారు. దీంతో రైతులకు అండగా వచ్చిన న్యాయవాదులు, వామపక్షాలు, వైసీపీ నాయకులు, పోలీసులు ప్రభుత్వ అధికారుల తీరును ఖండించారు. చివరకు కలెక్టర్ వెనక్కు తగ్గి రోడ్డునిర్మాణాన్ని ఆపమని ఆదేశాలిచ్చారు. సీఆర్డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులకు బాధిత రైతు వినతి : ఈ ఘటనపై బాధిత రైతు గద్దె మీరా ప్రసాద్ సీఆర్డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులకు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణమే స్పందించి పోలీసులు, సీఆర్డీఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**రైతుపై దాడి అమానుషం : పార్థసారథి**



రాజధాని నిర్మాణానికి భూమి ఇవ్వడానికి నిరాకరించిన రైతుపై తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, పోలీసులు దాడి చేయడం అమానుషమని వైసీపీ అధికార ప్రతినిధి పార్థసారథి నిరసించారు. కోర్డు ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత ప్రజలతో పాటు ప్రభుత్వంపై కూడా ఉందనే సంగతి తెలియదా అని నిలదీశారు. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్థసారథి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజధాని పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల వద్ద నుంచి వేల ఎకరాలు భూములు తీసుకుని ఇంతవరకూ ఎలాంటి నిర్మాణాలు చేయలేదని ఆయన విమర్శించారు. రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు సేకరించిన 33 వేల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిల్లో 2,3 వందల ఎకరాల్లో మాత్రమే తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ కట్టారన్నారు. కోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన పోలీసులు, నిర్మాణాలు చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.







# పర్యాటకుడు కాదు... కెనడా ప్రధాని

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత్‌లో అధికార పర్యటన వారం రోజులు సాగినా భారతదేశం పట్టించుకోకపోవడం దేశవాసులను ఆశ్చర్యానికి గురి చేసింది. వాస్తవానికి ప్రధాని మోడీ అనేక దేశాల ప్రధానులు, అధ్యక్షులు దేశానికి వచ్చినప్పుడు ఆలింగాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తారు. అలాంటిది ఆయన ఈ దేశంలో విమానం దిగగానే ఆయనను ఆహ్వానించేందుకు ప్రధాని లేదా విదేశ వ్యవహారాల మంత్రులు, రాయబారులు ఎవరూ లేకపోవడం ఆయన వచ్చి తన భార్య, పిల్లలతో చార్మినార్, స్వర్ణదేవాలయం సందర్శించడం వాటిని గురించి శ్లాఘించి మామూలు పర్యాటకుడి మాదిరి వెళ్లిపోవడం ప్రధాని కార్యసాధనపై అనుమానాలు తలెత్తేల అవకాశం కల్పించింది. కెనడాలో కోటీ ఇరవై లక్షల మంది భారతీయులు ఉండగా, వారిలో 40 శాతం మంది సిక్కులే... ఇంకా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటినుంచి భారతీయులు అమెరికా కంటే కెనడాకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో కెనడాలో, విద్యనభ్యసించే భారతీయుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కెనడాలో ఖలిస్థాన్ వాదులను ప్రోత్సహిస్తున్నారనే నెపంతో ఆయన్ను అవమానించడం భారతీయతకు పెద్ద మచ్చని చెప్పక తప్పదు. ఇప్పటికే ముస్లింలు, దళితులపై మతవిద్వేశాన్ని ప్రదర్శిస్తున్న బీజేపీ ప్రభుత్వం కెనడాలో ఖలిస్థాన్ బలంగా ఉందన్న సాకుతో సిక్కుల పట్ల తీవ్ర వ్యతిరేకతను చూపింది. నిజానికి ఇలాంటి పరిస్థితులే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తాయనడంలో సందేహంలేదు. ఆయన రాకను రెండుదేశాల మధ్య స్నేహబంధాలను పెంపొందించే దిశగా రూపొందించుకొని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే అవకాశాన్ని భారత్ చేజేతులారా పోగొట్టుకుంది. 1970 దశకం నుంచి రెండు దేశాల మధ్య స్నేహబాంధవ్యాలు నెలకొన్నాయి. 1974లో భారత్ అణుపరీక్షలు జరపడంతో కెనడా ఆంక్షలు విధించింది. కాని అంతకముందు 1954లో దేశంలో ప్రథమంగా అణురియాక్టర్ నెలకొల్పడానికి ఆదేశం సహకరించిందన్న విషయం మరువకూడదు. అయితే దానిని అణుబాంబు తయారీకి వాడకూడదని కెనడా భావన. 2010లో రెండు దేశాల మధ్య అణుఒప్పందం కుదరడంతో ఈ వివాదం ముగిసింది. స్టీఫెన్ హార్పర్, 2009, 2012ల్లో సందర్శించిన తర్వాత రెండు దేశాల దౌత్యసంబంధాలు మెరుగుపడ్డాయి. ట్రూడో నేతృత్వంలోని లిబరల్ పార్టీకి సిక్కుల మద్దతు ఉంది. ఆయన మంత్రి వర్గంలో నలుగురు సిక్కులకు చోటు దక్కింది. రక్షణ మంత్రిగా లెఫ్టినెంట్ కల్నల్ హర్జిత్ సింగ్ సజ్జన్‌ను నియమించారు. ఆపరేషన్ బ్లూస్టార్ పేరుతో స్వర్ణదేవాలయంలోకి ప్రవేశించి సిక్కుల ఊచకోతను నిరసిస్తూ అంటారియో రాష్ట్రం అసెంబ్లీలో ప్రైవేటు తీర్మానం ఆమోదం పొందటం ఆ సభ్యుడిని టోరంటోలో సన్మానించడం భారత్‌కు ఇబ్బంది కలిగించే విషయాలే అయినప్పటికీ ఆ సమస్యను పరిష్కరించుకోవడంలో భారత్ తన మేథోశక్తిని ప్రదర్శించలేకపోయింది. బీజేపీ ప్రతిపక్షంలో ఉండగా, రాజ్‌నాథ్‌సింగ్, సుశ్మాస్వరాజ్‌లు కూడా సిక్కుల ఊచకోతను తీవ్రంగా నిరసించిన విషయం గుర్తించాలి. పంజాబ్‌లో ఉగ్రవాదం సమసిపోయినప్పటికీ కెనడాలో మాత్రం ఖలిస్థాన్ వేర్పాటు వాదం బలంగా ఉంది. ఇతరదేశాల్లోనూ ఈ ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నాలు బలంగా సాగుతున్నాయి. గురుద్వారాల్లోకి భారతీయ రాయబారుల నిషేధం అమెరికా, బ్రిటన్‌లకు పాకింది. అయితే దీన్ని ఆదిలోనే తుంచే ప్రయత్నాలు చేయడంలో భారత్ చాలా వెనుకబడింది. ట్రూడోని పట్టించుకోక పోవడం ఖలిస్థాన్ వాదానికి వ్యతిరేకం అని చెప్పుకోవడానికని భారత్ చేసిన ప్రయత్నం చాలా తప్పు. ఈ సమయాన్ని సిక్కుల జాతీయతను దేశభక్తిని ప్రదర్శించడానికి అవకాశం లేకుండా చేయడం మతిమాలిన చర్య. కెనడాలో త్వరలో జరిగే ఎన్నికల నేపథ్యంలో ట్రూడో భారత్‌లో పర్యటించారు. అది తప్పకుండా కెనడాలోని సిక్కు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తుందన్నది స్పష్టం. కాని భారత్ విదేశాంగ విధానంలో తన శక్తియుక్తుల్ని ఏమాత్రం ప్రదర్శించలేకపోయిందన్నాది. చేదు వాస్తవం.

– ఖాన్



వినీలాకాశంలో తారలు మిణుకు మిణుకు మంటూ ఆకర్షిస్తాయి కాని, వాటిలోని విస్ఫోటనాలు మనకు తెలియదు. అలాగే వెండితెరపై హావభావాలు ఒలికిస్తూ మనల్ని సమ్మోహితులను చేసే నటుల జీవితాల్లో కూడా ఎన్నో వైరుద్యాలు, విపత్తులు ఉంటాయి. నియాన్ కాంతుల వెలుగుల్లో గుండెలను పిండేస్తున్న దు:ఖాన్ని మొహంపైకి రాకుండా నవ్వుతూ తుళ్లూతూ నడుస్తుంటే .. వందల కెమేరాలు క్లిక్ మనిపిస్తాయి. అవి చూస్తున్న సామాన్యులు మాత్రం దివిలోని దేవతలు సప్త సంతోషాలు అనుభవించడానికి ఇలా పుట్టారా అని వాపోతారు. అయితే సామాన్యుల్లా వారు వాళ్ల జీవితాన్ని తెరచి ఉంచలేరు. కారణం జీవితమంతా అల్లకల్లోలాలే.. విధివైపరీత్యాలే..

# నేలరాలిన తార

మనం అనుభవించలేని జీవితాన్ని వారు అనుభవిస్తున్నారనుకోవడం కేవలం మన భ్రమ మాత్రమే.. వీరంతా సెలబ్రెటీ అనే దీపస్థంభం చుట్టూ తిరిగి రెక్కలు రాలిపోయిన శలభాల్లా మాడిమసై పోయేవారే.. చాలా మంది సినీతారలు చెప్పలేనంత పేరు, ప్రఖ్యాతులు, డబ్బు, సంపాదించినవారే అయినా తమ చివరి అంకంలో కటిన పేదరికాన్ని అనుభవించారు. రాజనాల, కాంతారావు, నాగయ్య, సావిత్రి, జయంతిమాల, కాంచన ఇలా చాలా మందిని చెప్పుకోవచ్చు. అలాంటి వారిలో అందాల నటి శ్రీదేవి కూడా చేరడమే అతిపెద్ద విషాదం.



మోహిత్ మార్వా మాట్లాడుతూ తమ పెళ్లికి వచ్చి లెజండరీ నటి శ్రీదేవి మృతి చెందడం జీవితాంతం మమ్మల్ని వేధిస్తూనే ఉంటుంది. నాభార్య అంతరామోటీకి నాకు సంతోషం లేకుండా పోయింది. అందుకే హనీమూన్ కూడా క్యాన్సిల్ చేసుకున్నాం... అని అన్నారు.

శ్రీదేవి తల్లి రాజేశ్వరికి ఉన్న సినిమా పిచ్చే శ్రీదేవిని ఆ రంగంలోకి తీసుకొచ్చింది. తండ్రి ఆమె సంపాదించిన సొమ్మును తన బంధువర్గానికి, స్నేహితులకు ఇచ్చారు. ఆయన మరణంతో ఎవరూ తిరిగి ఇవ్వలేదు. ఆపై ఆమె సంపాదన తల్లి చేతుల్లోకి వెళ్లింది. ఆమె లిటిగెంట్ ఆస్తులను కొన్నారు. అలా కూడా శ్రీదేవి ఆర్థికంగా చాలా నష్టపోయారు. అమెరికాలో తల్లికి మెదడు ఆపరేషన్ తప్పుగా చేయడంతో సదరు ఆసుపత్రిపై కేసు దాఖలు చేయడంతో ఒంటరితనాన్ని ఎదుర్కొన్నారు. ఆ సమయంలోనే సినిమాల్లో నష్టపోయిన అనిల్ కపూర్ సోదరుడు బోనీ కపూర్ ఆమె అండగా నిలబడ్డారు. దీంతో ఆమె అతన్ని పెళ్లి చేసుకోవాల్సి వచ్చింది. అయితే హేమమాలినిలా ఆమె రెండో భార్యగా కాకుండా విడాకులు తీసుకోవాలని షరతు పెట్టింది. దీంతో బోనీ కపూర్ తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చాడు. ఇది వారి కుటుంబంలో అగ్ని రేపింది. బోనీ మొదటి భార్య మోనాకపూర్, పిల్లలు అర్జున్ కపూర్, అన్షూలు శ్రీదేవికి శత్రువులుగా మిగిలిపోయారు. శ్రీదేవి మరణించిన తర్వాత అర్జున్ కపూర్ మీడియాతో మాట్లాడటానికి ఇష్టపడలేదు. అయితే దుబాయ్ నుంచి మృతదేహాన్ని తీసుకురావడంలో బాబాయ్ అనిల్ కపూర్‌తోపాటు తాను కూడా దగ్గరుండి తీసుకురావడం, ఆపై ట్విటర్‌లో శ్రీదేవి కూతుర్లు జాహ్నవి, ఖుషీలకు తన అండదండలను అందిస్తానని చెప్పడం ఊరట నిచ్చే విషయం. జాన్వి మరాఠీలో సూపర్ డూపర్ హిట్ అయిన సైరాత్ సినిమాను థడక్ పేరుతో హిందీలో తీస్తున్నారు. దీనిలో హీరో ఇషాన్ ఖట్టర్ (బాల నటుడు) షాహిద్‌కపూర్‌కు సవతి తమ్ముడు. నిజానికి శ్రీదేవికి తమ కుమార్తెలు సినీ పరిశ్రమకు రావడం అంత ఇష్టం లేదు. బాగా చదువుకోవాలని కోరేవారు. అయితే పిల్లల ఇష్టాలకు ప్రాధాన్యత నిచ్చేక్రమంలో జాన్వి సినిమాల్లోకి రాగలిగింది. బోనీ మాత్రం బాల నటులుగా వారిని సినిమా ప్రవేశం చేయించాలని చూసినా శ్రీదేవి ఒప్పుకోలేదు.

బోనీ ఇద్దరు భార్యలు తమ పిల్లలు సినిమాల్లో నటించడం మొదలు బెట్టి పూర్తి కావొస్తున్న సమయంలో వారి నటనను చూడకుండానే కళ్లు మూయడం విచిత్రం. చిత్ర పరిశ్రమలో 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న తల్లిని కోల్పోవడం జాన్వికి పూడ్చలేని నష్టం. బోనీకపూర్ అప్పులకు మద్రాసులోని ఆస్తులు హారతి కర్పూరం అయిపోయాయని శ్రీదేవి బాబాయ్ చెబుతున్నారు. అంధేరిలోని రూ. 250కోట్ల ఖరీదుచేసే ఇంటితోపాటు ప్రస్తుతం శ్రీదేవికి రూ. 247 కోట్ల ఆస్తి ఉందని, దాంతోపాటే ఖరీదైన కార్లు రెండున్నాయని తెలుస్తోంది. వీటిని తన ఇద్దరు కూతుర్లకు సమానంగా రాశారని, మరో రూ. 500 కోట్ల బీమా ఉందని మీడియా వెల్లడించింది. ఆరోగ్యం బాగుండకపోయినా తప్పనిసరై బోనీకపూర్ సోదరి కుమారుడు మోహిత్ మార్వా పెళ్లికి దుబాయ్ వెళ్లినట్లు ప్రముఖ నిర్మాత సుబ్బిరామి రెడ్డి కుమార్తె, శ్రీదేవి ఆప్తమిత్రురాలు పింకీ రెడ్డి చెబుతున్నారు. మోహిత్ మార్వా తన చిన్ననాటి స్నేహితురాలు అంతరామోటీ వాలాను పెళ్లాడిన విషయం తెలిసిందే.

జ్వరంగా ఉండటంతో తాను యాంటీ బయాటిక్స్ వాడుతున్నానని దుబాయ్ వెళ్లే ముందు ఆమె తెలిపిందన్నారు. అయితే శ్రీదేవి బస చేసిన జుమైరా ఎమిరేట్స్ టవర్స్ హోటల్ వాళ్లు శ్రీదేవి మరణంపై చెబుతున్న కథనం వేర్వేరుగా ఉంది. శ్రీదేవి ఈనెల 24న రాత్రి 10 గంటల ప్రాంతంలో హోటల్ సర్వీసు నెంబరుకు ఫోన్ చేసి మంచి నీళ్లు అడిగారని, అయితే తీసుకెళ్లిన తర్వాత ఎంతకీ తలుపు తీయకపోవడంతో అలారం మోగించి తమ వద్ద ఉన్న తాళంతో లోపలికి వెళ్లి చూడగా బాత్‌రూమ్‌లో పడిపోయి ఉన్నారని 'మిడ్ డే' పత్రిక వెల్లడించగా, ఒక కథనం కాగా, బాత్‌రూంలో నీళ్లు రావడం లేదని కాల్ చేసి తర్వాత తలుపు తీయలేదని మరో కథనం, అయితే రెండు రోజుల నుంచి తలుపు తీయలేదని కూడా రూమ్ బాయ్‌లు చెబుతున్నాని 'ఖలిస్తాన్ టైమ్స్' పేర్కొంది. ఇంతకీ ఏం జరిగిందనేదానిపై క్లారిటీ లేదు. మొదట చిన్నకూతురితో వెళ్లిన బోనీ కపూర్ మళ్లీ సర్‌ప్రైజ్ విజిట్ పేరుతో ఎందుకొచ్చారు ? బాత్‌రూం నుంచి పావుగంటలో రాకపోతే అపస్మారక స్థితిలో చూసిన ఆయన డాక్టర్లను,హోటల్ సిబ్బందిని ఎందుకు పిలవలేదు ? దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్ బోనీని ఎందుకు 18 గంటలపాటు విచారించి, మళ్లీరిపోస్టు మార్టం, ఇంకా విచారణ జరపాలనుకున్నదో అర్థం కాని ఫజిల్స్ ..ఏడాది క్రితం జయలలిత మరణం ఎన్నో ప్రశ్నలు మిగల్చగా మళ్లీ శ్రీదేవి మృతి కూడా అలాగే అభిమానులు మెదళ్లను తొలిచేస్తుంది. ఏది ఏమైనా కుటుంబ బలం లేని అత్యున్నత స్థాయి మహిళలు ఇలాంటి ఘటనలకు బలి అవ్వడం హృదయవిదారకం. జాన్వి, ఖుషీలు తల్లి శ్రీదేవి ఆకాంక్షలను నెరవేర్చి త్వరగా జీవితంలో స్థిరపడాలని ఆశిద్దాం...

– బోస్

# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్: 9440662699

## రెంటల్స్

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మల్కాపురం**
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

## ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ 9440307123

పి.యల్.సి.బి డెవలపర్స్
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9676844442

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రేడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## రెంటల్స్

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు ఆఫీసుకు కావలెను
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 1 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌టైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రెస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

## హాస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హాస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

- మేనేజర్


**ముస్లింలారా ఏకంకండి**

వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం. వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాతో షేర్ చేయండి. వెబ్‌సైట్‌లో పొందుపరచి అందరికీ అందుబాటులో ఉంచుదాం. 76809 94755
wakfsoldiers@gmail.com, wakfproperties.blogspot.com
హుస్సేన్ ఖాన్, అమరావతి

**ప్రకటనలకు సంప్రదించండి**
**9440662699**


రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసే మిల్లులపై

# క్రిమినల్ కేసులు

## మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** రేషన్ బియ్యాన్ని పాలిష్ చేస్తున్న రైస్ మిల్లుల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెడతామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. స్థానిక అరండల్‌పేటలోని డొంకరోడ్డులోని చౌకధరల దుకాణం నంబరు 42లో కిలో కందిపప్పు రూ. 40, కిలో శనగపప్పు రూ. 40లకే అందించే కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 29వేల చౌకధరల దుకాణాల ద్వారా ఒక కోటి 42 లక్షల 30వేల కార్డుదారులకు కిలో కందిపప్పు, కిలో శనగపప్పును మార్చి 1 నుంచి అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు, సాయంత్రం 4నుంచి 8గంటల వరకు చౌకధరల దుకాణాలను తప్పనిసరిగా తెరిచి వుంచాలన్నారు. లేనిపక్షంలో తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొంతమంది అధికారులు మెతకవైఖరి వల్లే రేషన్ బియ్యాం దారి మళ్లుతున్న మాట వాస్తవమేనన్నారు. రేషన్ బియ్యాన్ని దారి మళ్ళిస్తే కఠిన చర్యలు తీసుంకుటామన్నారు. రేషన్ బియ్యం దారి మళ్ళుతున్న సమాచారాన్ని 1100 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

**అక్రమ మైనింగ్‌ను ఉపేక్షించం**

రాష్ట్రంలో అక్రమ మైనింగ్ చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. జిల్లాలో కొంతమంది తనపేరు చెప్పి అక్రమమైనింగ్ పాల్పడుతున్న వార్తలు వస్తున్నాయని, ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రోత్సాహక నగదు బహుమతి కార్యక్రమం



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** తుళ్ళూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) రాయపూడి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు బహుమతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. శ్రీమతి పమిడి కృష్ణ కుమారి తండ్రి (లేటు) మల్లెల రవీంద్రనాథ్ చౌదరి జ్ఞాపకార్థం రూ. 2500లను అన్ని సబ్జెక్టులలో ప్రతిభ కనుపరచిన విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 250ల చొప్పున పది మంది బాలబాలికలకు నగదు రూపంలో బహుమతిగా బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పమిడి ప్రభాకర్, ఆప్కాబ్ మేనేజర్ గుణశేఖర్, ఎస్.యమ్ సి ఛైర్మన్ కె రమేష్, తాడిపనేని నరశింహరావు పాల్గొన్నారు. ఈ నగదును విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్కరించినారు. అలాగే ఇంతగా సహాయం చేసిన శ్రీమతి పమిడి కృష్ణ కుమారికి శాలువాల పుష్పగుచ్ఛాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com